నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

మంగళవారం 21 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 21, 2023 | NIZAMABAD | పేజీలు PAGES : 12



పెంటాఖుర్దు బీఆర్ఎస్ ర్యాలీలోకి దూసుకువచ్చి కార్యకర్తలను నెట్టివేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ప్రజల పక్షపాతి సీఎం కేసీఆర్

నమస్తే ఇంటర్వ్యూ INTERVIEW



- రాష్ట్రంలో ఎగిరేది గులాబీ పార్టీయే..
- నమస్తే తెలంగాణతో రాష్ట్ర క్రిస్టియన్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ డి.రాజేశ్వర్

-వివరాలు 11లో..



కార్తీక దీపంతో ఎమ్మెల్సీ కవిత

## కార్తీక శోభ

- నీల కంఠేశ్వరాలయంలో లక్ష దీపోత్సవం
- కార్తీక దీపాలు వెలిగించిన ఎమ్మెల్సీ కవిత



- రేవంత్ వ్యాఖ్యలపై భగ్గుమంటున్న రైతాంగం
- 10హెచ్‌పీ మోటర్ల భారం ఎవరు మోస్తారని ప్రశ్న
- ధరణి ఎత్తేస్తామంటున్న కాంగ్రెస్‌పై కర్షకుల కన్నెర్ర
- దళారుల రాజ్యం తెచ్చేందుకే కుట్రలు
- పోర్టల్ తీసేస్తే ఆత్మహత్యలే గతి అని ఆవేదన
- హస్తానికి ఓటు.. అభివృద్ధికి చేటు అంటున్న రైతులు

కాంగ్రెస్‌కు ఓటేస్తే బాధలు కొని తెచ్చుకున్నట్లే

# బొక్క బోర్ల వడుడే..





స్వరాష్ట్రంలో సంతోషంగా బతుకుతున్న రైతులను కాంగ్రెస్ పార్టీ ఆగం జేస్తున్నది. ధరణి ఎత్తేస్తామని, కరెంట్ కట్ చేస్తామని అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తున్నది. 24 గంటల కరెంట్ వృథా అని, మూడు గంటల కరెంట్ చాలని, 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలన్నా కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై రైతాంగం ఆగ్రహం వ్యక్తంచేస్తున్నది. 'ఎద్దు, ఎవుసం తెల్వానోళ్లు ఏది వడితే అది మాట్లాడుతుండ్రు. ఒక్కడన్న నాగలి వట్టిండా..? నారు ఏసిండా..? తెలంగాణ అచ్చినంకనే ఎవుసం లైన్ల వడ్డది. ఇప్పుడిప్పుడే మా బతుకులు బాగువడ్తున్నాయ్. మేం సల్లగా బతుకుతుంటే కాంగ్రెస్ లీడర్లు కండ్లల్ల నిప్పులు పోసుకుంటున్నారని' రైతులు మండిపడుతున్నారు. 'అరే పది ఎస్పర్ల మోటర్లు పెట్టమంటున్న రేవంత్‌రెడ్డికి అసలు నెత్తి ఉన్నదా? కొత్త మోటర్లు పెట్టాలంటే ఎంత ఖర్చైతది. ఆ భారం ఎవరు మోస్తారు? కేసీఆర్ పాలనల రైతులకు ఏ రంది లేదు. పంటలు ఏసేతందుకు ప్రభుత్వమే పైసలు ఇయ్యవట్టే. పండిన పంటలు ప్రభుత్వమే కొనవట్టే. గిదంత జూసి కాంగ్రెసోళ్లకు సోచయిస్తలేదు. అందుకే రైతులకు మంచి సౌలత్‌గా ఉన్న ధరణిని ఎత్తేస్తామంటున్నారు. కరెంట్ కోతలు పెడ్తామంటున్నారు. రైతులను ముంచుతామని అధికారంలకు రాకముందే ఖుల్లాం ఖుల్లా చెబుతున్నారు. మరీ కాంగ్రెస్‌కు ఎందుకు ఓటెయ్యాలె' అని రైతులు ప్రశ్నిస్తున్నారు. మమ్మల్ని కడుపుల పెట్టుకుని చూసుకుంటున్న కేసీఆర్ సారు వెంటే నడుస్తామని, కారు గుర్తుకే మా ఓటు అని స్పష్టంగా చెబుతున్నారు.

– నిజామాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

మధ్య పేజీల్లో



## ఆగని కాంగ్రెస్ దౌర్జన్యం

- బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడి
- ర్యాలీలోకి దూసుకొచ్చి మరీ గొడవ పడిన వైనం
- ప్రచారం వాహనాన్ని తన్ని, కార్యకర్తలను నెట్టేసిన కాంగ్రెస్ నేతలు
- పెంటాఖుర్దులో ఘటన

కాంగ్రెస్ ఆగడాలు రోజురోజుకూ శ్రుతి మించుతున్నాయి. బీఆర్ఎస్ శ్రేణులపై హస్తం నాయకుల దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయి. మొన్ననే కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఒకరు.. అధికార పార్టీకి చెందిన ముగ్గురు కార్యకర్తలపై కత్తితో దాడి చేసిన సంగతి తెలిసిందే. తాజాగా బోధన్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ర్యాలీలోకి చొరబడి దౌర్జన్యానికి దిగారు.

– బోధన్, నవంబర్ 20

-వివరాలు 11లో..